# అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం

**95న్యూస్ చేగుంట ప్రతినిధి డిసెంబర్ 6**
నేడు మెదక్ మండల వనరుల కేంద్రం యందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం అతి వైభవంగా నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా డీఈవో విజయలక్ష్మి మేడం ఏఎమ్ఓ సుదర్శన్ సార్ హెచ్ఎం కర్ణాకర్ సార్ హాజరై నారు ఎంఈఓ సార్ మాట్లాడుతూ దివ్యాంగులు ఏవరైన కూడా ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని మీ లో ఉన్నటువంటి నైపుణ్యతను బయటకు విజయం సాధించాలని చెప్పినారు మరియు సుదర్శన్ సార్ మాట్లాడుతూ దివ్యాంగం అనేది దేవుడు సృష్టించిన ఒక వింత సృష్టి అని దానిని సరి చేసుకొని అందులో విజయాలు సాధించాలని తెలిపినారు కరుణాకర్ సార్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎవ్వరు కూడా వారి యొక్క తల్లిదండ్రుల పైన ఆధారకుండా వారిలో ఉన్నటువంటి



నైపుణ్యతను బయటకు తీసి సకలాంగునికి సమానంగా గుర్తింపు పొందాలని మాట్లాడిన సీఎంఓ రాజు సార్ మాట్లాడుతూ మెదక్ మండల పరిధిలోని మన భవిత సెంటర్ కు 12 లక్షల రూపాయలు మంజూరు అయినవని మరియు రాష్ట్రములో నాలుగు ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేసిందాంట్లో మెదక్ కూడా మాడల్ భవిత సెంటర్ గా ఏర్పాటు చేసినరని అందులో దివ్యాంగులకు కావలసిన



అన్ని సేవలను అందిస్తారని మరియు ఎలాంటి రుసుము లేకుండా ఫ్రీగా తెరపిలి చేస్తారని అదేవిధంగా ప్రతి ఒక్క దివ్యాంగునికి 10వ తరగతి ఇంటర్మీడియట్ చదివే అవకాశం కూడా ప్రభుత్వం కల్పించిందని చెప్పిన్నార్ ఇట్టి కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ సార్ సీఎమ్ఓ రాజు సార్ ఐఆర్పి శ్రీనివాస్ చలం సీసీ శ్రీనివాస్ ఈ ఐ సి ఆర్ పి యాదమ్మ

# పరిగి లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు జరిపించిన కాంగ్రెస్ నాయకులు

**95 న్యూస్/పరిగి/డిసెంబర్ 6**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ ఆధ్వర్యంలో పరిగిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం వారు మాట్లాడుతూ...
అసమానతలు లేని సమాజం కోసం పోరాడిన యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.సమాజంలో అందరూ సమానంగా జీవించాలని, అందరికి సమాన హక్కులు, అవకాశాలు రావాలని,వివక్ష లేని సమాజం కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడు అని తెలిపారు. అంబేద్కర్ విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు.చదువు వ్యక్తి విలువను పెంచుతుందనీ చెప్పిన మహనీయుడు అంబేద్కర్ అని



కొనియాడారు.రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో నాగులపల్లి రామకృష్ణ,ఘనేమోని శ్రీనివాస్,చిన్న నరసింహులు, కుడుముల వెంకటేష్, కొమిరే రామచంద్రయ్య,



ఎజాస్,కుడుముల యాదయ్య,జగన్ సెట్, మాణిక్యం,బుర్కని బాలకృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి నాడు ఆయనకి అవమానం

**95న్యూస్ చేగుంట ప్రతినిధి డిసెంబర్ 6**
చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 59వ వర్ధంతి సందర్భంగా పూలదండలు కొవ్వొత్తులతో ఆయనకి నివాళులర్పించారు ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ మనకు రాజ్యాంగాన్ని అందించారు అలాంటి మహానుభావుని వర్ధంతి రోజు ఆయనకు అవమానం చేశారని యూత్ సభ్యులు పేర్కొన్నారు కేవలం ఓట్ల కోసం మాత్రమే దళితులు అవసరము ఆయన వర్ధంతి రోజు స్థానిక ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు గాని గ్రామ పెద్దలు గాని సంఘాలు వారు అని ఆయనకు నివాళులు అర్పించలేదని బాధాకరంగా ఉందని వారు పేర్కొన్నారు



కేవలం ఓట్ల కోసమే మాతో దొంగ ప్రేమలు దాగుడు మూటల దండకోర్
అనే విధంగా వారు వ్యవహరించారు ఆయన రాసిన చట్టాలకు అనుకూలంగా ఈరోజు భారతదేశ నడుస్తుంది కానీ అదే పల్లెలోకి వచ్చేసరికి మమ్మల్ని కించపరిచేలా వ్యవహరిస్తున్నారు మనమంతా ఒకటేనని మనము అన్నదమ్ములు కలిసి ఉండాలని కేవలం ఓట్ల కోసమే మాతో నటనలాడుతున్నారు మేము దొరలం పటేలం భువానసములను అని చెప్పుకునే అందరూ ఈరోజు ఆయన పెట్టిన బిక్ష అని గుర్తుంచుకోవాలి మా దళితుల గడపగడపకు వచ్చి మా ఓటు కావాలని అడిగారు కానీ ఈరోజు ఒక్కరైనా ఆ మహనీయుని విగ్రహం దగ్గరికి వచ్చి ఒక కొవ్వొత్తిని కూడా పట్టలేరు అలాంటి వారికి ఎలా సంబోధించాలో కూడా తెలియడం లేదు ఆయన బాటలో నడుస్తున్న అందరూ ఆయన కుమారులే కానీ అలా అని వారు కూడా అనుకోవాలి మా ఓట్ల కోసమే అయితే ఈ దొంగ నాటకాలు ఇక సాగవని యూత్ సభ్యులు పేర్కొన్నారు

# బ్యాట్ గుర్తుతో దూసుకెళ్తున్న రామకృష్ణ

**గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రయత్నాలు**
**హామీలతో ముందుకొచ్చిన దాసరి రా,,,**
**బస్సే కాదు ఆటో కూడా ఫ్రీ అంటున్న రెబల్ కాండేట్**
**ప్రత్యర్థుల్లో గుబులు పుట్టిస్తున్న రామకృష్ణ**

**కొత్తగూడెం డిసెంబర్ 6 (95 న్యూస్)**
శనివారం గుర్తులు ఖరారు చేసిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల విభాగం అభ్యర్థులు ఎంతో అత్యున్నతతో ఎన్నికల కోడ్ నిబంధనలతో ప్రసార కార్యక్రమాలు జోరుగా కొనసాగిస్తున్నారు,
అదే ప్రస్తావనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వింత పోకడ ఎదురైంది,
దమ్మపేట మండలంలో మందలపల్లి పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ తరఫున రెబెల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన దాసరి రామకృష్ణ అత్యున్నత హామీలు ఇస్తున్నారు,
కాంగ్రెస్ పాలన లో తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే, మందలపల్లి పంచాయతీ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి దాసరి రామకృష్ణ ను సర్పంచిగా గెలిపిస్తే పంచాయతీ పరిధిలో



మహిళలకు మరియు స్కూలు విద్యార్థులకు ఉచిత ఆటో సర్వీస్ ను పంచాయతీ వ్యాప్తంగా ఉచితంగా ప్రారంభిస్తారని చెప్పుకొస్తున్నారు,
దాసరి రామకృష్ణ అనేక హామీలతో ముందుకు రావడంతో ప్రత్యర్థుల్లో గుబులు పుట్టిస్తున్నారు అన్న వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి,
అదేవిధంగా గ్రామపంచాయతీకి సెప్టిక్ ట్యాంక్ సేవలను ఉచితంగా అందిస్తానని తెలిపారు,
దాంతోపాటు వ్యవసాయ సాగు కోసం రైతులకు ఒక ఎకరం నుంచి ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులకు ఫ్రీ ట్రాక్టర్ సేవలు అందించనున్నట్లు తెలిపారు,
అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడానికి ప్రత్యేక పాత్ర పోషిస్తానని తెలియజేశారు,
తను ఇచ్చిన హామీలన్నీ అమలు కావాలంటే మందలపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన దాసరి రామకృష్ణ బ్యాట్ గుర్తు పై అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే కచ్చితంగా ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తానని విజ్ఞప్తి చేశారు,

# దొంతి నవీన్ రిపోర్టర్ సికింద్రాబాద్

హైదరాబాద్: విశ్వవిజ్ఞాని నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే టి. పద్మారావు గౌడ్ గారు, యూత్ ఐకాన్ టి. రామేశ్వర్ గౌడ్ గారు, బి ఆర్ ఎస్ కార్పొరేటర్ డాక్టర్ శ్యామల హేమ గారు, బి ఆర్ ఎస్ సీనియర్ లీడర్ జి.చంద్రశేఖర్ గారు సీతాఫల్మండి ప్రెసిడెంట్ ఎస్ సి ఎస్ టి వెల్ఫేర్ అసోసియేషన్ సీతాఫల్మండి డివిజన్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు
అంబేద్కర్ గారు దేశంలో ఉన్న బహుజనులకు చట్టపరమైన సర్వ హక్కులు రాజ్యాంగంలో కల్పించి మన జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు బీ.ఆర్ అంబేద్కర్ గారు,



ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ కార్యకర్తలు మర్రిపల్లి రవి, మహాత్మ చారి, నవీన్ చారి, అజ్గర్ అలీ, జియా బాయ్, కిరణ్, వినోద్, రాజు,బాలాజీ, పింకీ బాయ్, రేమన్, స్థానిక



జై భీమ్ సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నస్కల్ గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి

**నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎం. ఆనందం**



**పరిగి(95 న్యూస్)డిసెంబర్ 6**
భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా పరిగి మండలం నస్కల్ గ్రామంలో శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన నాయకులు.అనంతరం ఆనందం మాట్లాడుతూ... సమానత్వం సామాజిక న్యాయం కోసం అసమానతలు లేని స్వేచ్ఛ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈరోజు వారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఇవే మా ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం.చంద్రయ్య,బాబు , నర్సింలు స్వామి, నవజ్యోతి యోజన సంఘం అధ్యక్షులు పి.మల్లేశం,జీ. కృష్ణ,ఎం.సూరి, బి.శ్రీనివాస్,ఏ వెంకటేష్, యువజన సంఘం నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రగ్బీ ఆటలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ

**95న్యూస్ చేగుంట ప్రతినిధి డిసెంబర్ 6**





చేగుంట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి గాయత్రి మహబబ్ నగర్ డోర్నకల్ లో నవంబర్ 29, 30, డిసెంబర్ 1 తేదీలలో జరిగిన రగ్బీ పోటీలలో మెదక్ జిల్లా మూడవ స్థానాన్ని సాధించిందని, గాయత్రి జాతీయ స్థాయికి ఎన్నికయిందని పిడి శారద తెలిపారు, రబ్బి ఆటలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నరేష్, దివ్య, జాతీయ స్థాయికి ఎన్నికైన గాయత్రిని మండల విద్యాధికారి నీరజ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్,సురేందర్, రమ, భవాని,రేఖ, శ్రీవాణి, ఉమా దేవి, సత్యనారాయణ తదితరులు వారిని అభినందించారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధనతి



**95న్యూస్ చేగుంట ప్రతినిధి డిసెంబర్ 6**
ఈరోజు చేగుంట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతిని జరుపుకోవడం జరిగింది భారతదేశానికి ఆత్మగా నిలిచిన రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారు సమాజంలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే వారి స్వరం బలంగా వినిపిస్తుందంటే వారు గౌరవం పొందుతున్నారంటే దానికి కారణం అంబేద్కర్ రాజ్యాంగం రాజకీయ విద్య చైతన్యాలను రగిలించిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్
ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్టీఎస్ జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి మాదిగ. ఆగం సిరోజి పెద్ద సత్యనారాయణ కుర్ర లక్ష్మీనారాయణ బుర్ర చంద్రయ్య బక్క బాలేష్ ప్రభాకర్ బీసీ నాయకులు సోమ సత్యనారాయణ కామర ఆంజనేయులు దళిత నాయకులు పొట్టి గణేష్ కట్ట గణేష్ జీవన్ బక్క నరేష్ పుర్ర చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

